# పితృస్తుతి

## బృహద్ధర్మపురాణంలో శ్రీబ్రహ్మదేవుడు చేసిన పితృస్తుతి

ఈ స్తోత్రాన్ని శ్రాద్ధ దినములందే కాక ప్రతిరోజూ ఎవరు చదువుతారో వారికి ఈతిబాధలు ఉండవు. ఎవరైనా వారి పితరుల విషయంలో తప్పు చేసి ఉంటే. పశ్చాత్తాపంతో ఈ స్తోత్రం చదివితే ప్రాయశ్చిత్తం కలుగుతుంది. అంతేకాక వారు చదివిన వారిని అనుగ్రహిస్తారు. దీనిని ఎవరైతే వారి పుట్టినరోజునాడు తండ్రికి నమస్కరించి వారివద్ద చదువుతారో వారికి పితరుల అనుగ్రహం లభిస్తుంది.

**బ్రహ్మ ఉవాచ:**

**1. నమో పిత్రే జన్మదాత్రే సర్వ దేవమయాయ చ । సుఖదాయ ప్రసన్నాయ సుప్రీతాయ మహాత్మనే ॥**

ఎవరివలన ఈ జన్మ వచ్చినదో ఎవరు సకల దేవతా స్వరూపులో ఎవరి ఆశీస్సుల వల్ల సుఖములు కలుగునో అట్టి మహాత్ములైన పితరులకు నమస్కారములు:

**2. సర్వ యజ్ఞ స్వరూపాయ స్వర్గాయ పరమేష్టినే । సర్వతీర్థావలోకాయ కరుణాసాగారాయచ**

సకల యజ్ఞస్వరూపులై స్వర్గంలో ఉండే దేవతలతో సమానమైన వారు సకల పుణ్యతీర్థములకు ఆలవాలమైన కరుణానముద్రులైన పితరులకు నమస్కారములు.

3. నమో సదా ఆశుతోషాయ శివరూపాయ తే నమః । సదాపరాధక్షమినే సుఖాయ సుఖదాయ చ||

సులభంగా సంతోషించి వెంటనే అనుగ్రహించే వారైన శివస్వరూపులకు నమస్కారము. ఆచరించే తప్పులను ఎల్లవేళలా క్షమిస్తూ సంతోషమూర్తులై సుఖములను కలుగజేసే పితరులకు నమస్కారములు.

4. దుర్లభం మానుషమిదం యేనలబ్ధం మాయా వపుః ॥ సంభావనీయం ధర్మార్థే తస్మై పిత్రేనమోనమః |

ధర్మాలు ఆచరించడానికి అవకాశమున్న దుర్లభమైన ఈ మానవ శరీరం ఎవరివలన లభించిందో ఆ పిత్రు దేవతలకు నమస్కారములు.

5. తీర్థ స్నాన తపో హోమ జపాదీన్ యస్య దర్శనం । మహా గురోశ్చ గురవే తస్మై పిత్రే నమోనమః||

ఎవరిని చూసినంతనే అనేక తీర్థ స్నానములు, తపస్సులు, హోమాలు, జపములు చేసిన ఫలితం కలుగునో మహానుభవులకు కూడ గురువులైన పితృదేవతలకు నమస్కారములు.

6. యస్య ప్రణామ స్తవనాత్ కోటీశః పితృతర్పణం। అశ్వమేధ శతైః తుల్యం తస్మై పిత్రే నమోనమః ॥

ఎవరిని నమస్కరించినా తర్పణాదులు చేసినా అవి వందలకొలది అశ్వమేధ యాగములతో సమానమో అటువంటి పితరులకు నమస్కారము.

## ఫలశ్రుతి

7. ఇదం స్తోత్రం పితృఃపుణ్యం యః పఠేత్ ప్రయతో నరః | ప్రత్యహం ప్రాతరుత్థాయ పితృశ్రాద్ధదినోపి చ| స్వజన్మదివసే సాక్షాత్ పితురగ్రే స్థితోపివా | న తస్య దుర్లభం కించిత్ సర్వజ్ఞత్వాది వాంఛితమ్ | నానాపకర్మకృత్వాపి యఃస్తౌతి పితరం| సుతః | సధృవం ప్రవిధాయైవ ప్రాయశ్చిత్తం సుఖీ భవేత్ | పితృప్రీతికరైర్నిత్యం సర్వ కర్మాణ్యధార్హతి||

ఈ స్తోత్రాన్ని ప్రయత్నపూర్వకంగా ఎవరైతే పితృదినం నాడు, లేదా ప్రతీ రోజు ఉదయం, పుట్టినరోజూ నాడు తమ తల్లిదండ్రులకు నమస్కరించి పఠిస్తారో వారికి దుర్లభమైనది అంటూ ఏమీ ఉండదు. ఏది కోరుకుంటే అది సిద్ధిస్తుంది. పాపకర్మలు నసించిపోతాయి..స్వస్తి.